


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, సెప్టెంబరు 25, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## కర్ణాటక సీఎంకు షాక్

ముడా స్కాంలో సిద్దరామయ్య ప్రాసిక్యూషన్‌కు రాష్ట్ర హైకోర్టు ఓకే

గవర్నర్ అనుమతిని సవాల్ చేస్తూ ముఖ్యమంత్రి వేసిన పిటిషన్ కొట్టివేత

సిద్దూ రాజీనామాకు బీజేపీ డిమాండ్

నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం

హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సవాల్?

నేడు కాంగ్రెస్ శాసనసభాపక్ష భేటీ



## శ్రీలంక ప్రధానిగా హరిణి



కొలంబో: శ్రీలంక నూతన ప్రధానమంత్రిగా హరిణి అమరసూర్య(54) ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష పదవికి ఎన్నికలు ముగియడంతో సోమవారం ప్రధాని దినేశ్ గుణవర్ధనే పదవికి రాజీనామా చేశారు. నూతన అధ్యక్షుడు అనూర కుమార దిస్స నాయకే మంగళవారం జరిగిన ఒక కార్య క్రమంలో హరిణితో ప్రధానిగా ప్రమాణం చేయించారు. ఎన్‌పీపీకే చెందిన విజితా హెరత్, లక్ష్మణ్ నిపుణ రచ్చిలతోపాటు అధ్యక్షుడు దిస్సనాయకే కూడా మంత్రిగా ప్రమాణం చేయడం గమనార్హం. నవంబర్ 14పార్లమెంట్ ఎన్నికలు జరిగేదాకా తాత్కాలిక కేబినెట్ పనిచేస్తుంది. పార్లమెంటును రద్దు చేస్తూ నూతన అధ్యక్షుడు అనూర కుమార దిస్సనాయకే మంగళవారం రాత్రి నిర్ణయం ఉత్తర్వులు జారీ చేశారు.బండారునాయకే (మిగతా 2వ పేజీలో)

## తెలంగాణకు రెండురోజులు వర్ష సూచన

హైదరాబాద్: మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం బలపడింది.సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది.దీని ప్రభావంతో మంగళ,బుధ వారాల్లో (మిగతా 2వ పేజీలో)





## రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆమోదం

రాజ్యసభలో 8కి పడిపోయిన వైసీపీ బలం

జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌గా కృష్ణయ్య



## ట్రిపుల్ ఆర్‌పై కాంగ్రెస్ మాట తప్పింది

చౌటుప్పల్ జంక్షన్ రింగు విస్తీర్ణాన్ని పెంచొద్దు

గతంలో కోమటిరెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

హరీశ్‌రావును కలిసిన ట్రిపుల్ ఆర్ బాధితులు

హైదరాబాద్: రీజినల్ రింగు రోడ్డు (ట్రిపు ల్ ఆర్) భూ సేకరణలో నష్టపోతున్న రైతులు, బాధితులకు న్యాయం చేయాలని మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో వారికి ఇచ్చిన హామీని సీఎం రేవంత్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. ట్రిపుల్ ఆర్‌తో నష్టపోతున్న రైతులు మంగళవారం హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్ భరోసా ఇవ్వడంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. 'బాధితులకు న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాక్షాత్తూ భువనగిరి సభలో ప్రియాంకాగాంధీ

(మిగతా 2వ పేజీలో)

## 16న విచారణకు హాజరుకండి



'ఓటుకు కోట్లు'కేసులో సీఎం రేవంత్‌కు నాంపల్లి కోర్టు ఆదేశం

విచారణకు గైర్హాజరు కావడంపై న్యాయమూర్తి అసహనం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 'ఓటుకు కోట్లు'కేసు విచారణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది. తదుపరి విచారణ జరిగే అక్టోబర్ 16న న్యాయస్థానం ఎదుట తప్పకుండా హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో మంగళవారం జరిగిన విచారణకు మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి, వేం కృష్ణ కీర్తన్, ఉదయ్ సింహ, సండ్ర వెంకటవీరయ్య, సెబాస్టియన్ హాజరుకాలేదు. ఒకరోజు విచారణకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిందితులు వేసిన పిటిషన్లను కోర్టు అనుమతించింది. అయితే అభియోగాల నమోదుపై విచారణ కోసం

(మిగతా 2వ పేజీలో)



## సనాతన ధర్మం కోసం ప్రాణాలైనా ఇస్తా

చేతులెత్తి నమస్కరిస్తున్నా.. ఆ ధర్మానికి హానిపై మౌనం సరికాదు

లౌకికవాదం అనేది వన్‌వే కాదు టూ వే.. దానికి భంగం కలిగితే కచ్చితంగా నిలదీస్తా

మదమెక్కి మాట్లాడుతున్న పొన్నవోలు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం

ప్రాయశ్చిత్త దీక్షలో భాగంగా దుర్గ గుడి మెట్లు కడిగిన జనసేనాని

## యూనివర్సిటీలకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్


ప్రభుత్వ వర్సిటీలను బలోపేతం చేయాలి

విద్యా ప్రమాణాల్లో ర్యాంకులు మెరుగుపర్చాలి

ఉన్నత విద్యాశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి

అమరావతి, సెప్టెంబరు 24 : గత ప్రభుత్వ అసమర్థ విధానాల వల్ల ఉన్నత విద్యా రంగం గాడి తప్పిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ రంగాన్ని పట్టాలెక్కించి తిరిగి గాడిలో పెట్టేందుకు స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యా ప్రమాణాలు, ఇతర అంశాల్లో యూనివర్సిటీల ర్యాంకులు మెరుగుపరిచేందుకు ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో ఉన్నత విద్యాశాఖపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతంపై దృష్టి పెట్టాలన్నారు. మరోవైపు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించాలని, దానివల్ల విద్యారంగంలో అవకాశాలు

(మిగతా 2వ పేజీలో)



# తెలంగాణలో రేవంత్ కుటుంబం దోపిడీ

సెటిల్‌మెంట్ల దందా నడిపిస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గతంలో తనతో చెప్పారని తెలిపారు. సీఎం, ఆయన బంధువులు చేస్తున్న దౌర్జన్యాలతో తెలంగాణలో రియల్ ఎస్టేట్ ఢమాల్ అయిందన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్న కారణంతో వారిపై రేవంత్‌రెడ్డి సర్కారు పగబట్టినట్లుగా వ్యవహరిస్తోందన్నారు. హైడ్రా పేరుతో పేదల బతుకులను రోడ్డుపాలు చేస్తున్నారని మండిపడ్డారు. "హైడ్రాకు అందరూ సమానమని చెబుతూనే.. సీఎం రేవంత్‌రెడ్డి అన్న తిరుపతిరెడ్డికి మాత్రం ముందుగా నోటీసులిచ్చారు. పేదల ఇళ్లను మాత్రం పిల్లలు పుస్తకాలు తెచ్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా కూలుస్తున్నారు" అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కాంగ్రెస్ నేతలు పట్నం మహేందర్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇళ్లను కూలగొట్టాలని సవాల్ విసిరారు. పేదల ఇళ్లను కూల్చివేస్తే బీఆర్ఎస్ ఊరుకోదని, బాధితులకు అండగా పోరాటం చేస్తామని ప్రకటించారు. "తెలంగాణ ఉన్నన్ని రోజులు కేసీఆర్ కనిపిస్తూనే ఉంటారు. ఆయన ఆనవాళ్లు చెరిపేయడం మీ వల్లకాదు చిట్టినాయుడూ" అని వ్యాఖ్యానించారు.




**ఆ ఎమ్మెల్యేల బతుకు బస్టాండే..**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల బతుకు బస్టాండ్ అయిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. "మనం మనోడు కాదంటున్నాం. కాంగ్రెస్ వాళ్లూ మావాడు కాదంటున్నారు. దీంతో వాళ్లు ఎటూ కాకుండా పోయారు. వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయి. ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు" అని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకున్నారన్న మంత్రి శ్రీధర్‌బాబు.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేకు కండువా కప్పిన సన్నాసి, దౌర్భాగ్యుడు ఎవరో చెప్పాలన్నారు. వృద్ధులకు పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీని ఏపీలో సీఎం చంద్రబాబు అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే అమలు చేశారని కేటీఆర్ తెలిపారు. ఇక్కడ రేవంత్‌కు మాత్రం చేతనైతలేదని విమర్శించారు. ఇక వైద్య విద్య ప్రవేశాలకు నిర్ణీత గడువు ముగుస్తోందని, ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడేదెప్పుడంటూ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. కాగా, బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయమంత్రిననే విషయాన్ని మరిచిపోయారంటూ కేటీఆర్ విమర్శించారు. అమృత్‌లో అవినీతి జరిగిందని ముందుగా చెప్పింది బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అని, కానీ.. ఆయన ఇప్పుడు దొంగపిల్లిలా కళ్లు మూసుకున్నారని వ్యాఖ్యానించారు. తాము మొత్తం ఆధారాలతో బయటపెట్టాక చిల్లర మాటలెందుకని, సీవీసీకి సిఫారసు చేయడమెందుకని ప్రశ్నించారు.

# సనాతన ధర్మం కోసం ప్రాణాలైనా ఇస్తా

రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే సంయమనం పాటించామన్నారు. "భారతదేశంలో సెక్యులరిజం వన్ వే కాదు..రెండువైపుల నుంచీ ఉండాలి. ఇతర మతాల ఆచారాలకు, సంప్రదాయాలకు విఘాతం కలిగితే ఎలా స్పందిస్తున్నారో.. హిందువుల మనోభావాలకు, ఆచారాలకు, సంప్రదాయాలకు, ధర్మాలకు విఘాతం కలిగితే అంతే స్థాయిలో స్పందించాలి. దేశంలో అన్ని మతాలకు సమాన హక్కులు ఉన్నాయి. తిరుమల ఘటన వంటిది ఏ మసీదులోనో, చర్చిలోనో జరిగితే వైసీపీ నాయకులు ఇలానే మాట్లాడతారా?" అని ప్రశ్నించారు.

**పొన్నవోలూ.. జాగ్రత్త!**


మాజీ ఏజీపీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి మదమెక్కి మాట్లాడుతున్నారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "పందికొవ్వు చాలా ఎక్కువ ధర ఉంటుందని, తక్కువ ధర గల నెయ్యిలో ఎలా కలుపుతారని పొన్నవోలు అంటున్నారు. భక్తుల మనోభావాలను మరింత దెబ్బకొట్టేలా ఆయన మాటలున్నాయి. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని విచారణకు రమ్మంటే రికార్డులు తనకు పంపించాలంటున్నారు. మరో మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమలలో పెద్ద యాక్టింగ్ చేశారు. ఇంత పెద్ద అపచారం జరిగితే అప్పటి ఈవో ధర్మారెడ్డి ఎక్కడ ఉన్నారు?" అని పవన్ నిలదీశారు.

**ప్రకాషరాజ్, కార్తి గుర్తుంచుకోండి**

నటుడు ప్రకాషరాజ్ సున్నిత అంశాల విషయంలో తెలుసుకుని మాట్లాడాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రకాషరాజ్ తనకు మంచి మిత్రుడని, అతనిపై ఎంతో గౌరవం ఉందని, అయితే సనాతన ?ధర్మ పవిత్రతకు భంగం కలిగినప్పుడు మాట్లాడటం కూడా తప్పే అని ప్రకాష్ రాజ్ చెబితే ఎట్లా అని ప్రశ్నించారు. లడ్డూ విషయంలో జోకులు వేయడం సరికాదని తమిళ నటుడు కార్తిని ఉద్దేశించి అన్నారు. "సినీ ఫంక్షన్‌లో లడ్డూ సున్నిత అంశం అంటూ (కార్తి) సరదాగా మాట్లాడారు. అలా అనొద్దు. నేను నటులను గౌరవిస్తా. మీరు ఒకటికి వందసార్లు ఆలోచించుకుని మాట్లాడండి" అని అన్నారు. ఇదే తప్పు ఓ మసీదుకు, చర్చికి జరిగితే ఇలానే మాట్లాడతారా? అని ప్రశ్నించారు. "ఇదేనా మీరు చెబుతున్న లౌకిక వాద ధర్మం? సనాతన ధర్మం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు. తోటి హిందువులను సాటి హిందువులే తూలనాడటం మానుకోవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పల్లె పల్లెకు ప్రాయశ్చిత్త దీక్ష!.. కార్యాచరణ సిద్ధంచేసిన జనసేన**

ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష లక్ష్యాన్ని పల్లెపల్లెకు తీసుకువెళ్లేందుకు ఆ పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. జనసేనాని పిలుపుపై వీర మహిళలు, జనసైనికులు, క్రియాశీలక సభ్యులు తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు సంఘీభావంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆయన దీక్ష 9వ రోజుకు చేరుకున్నప్పటి నుంచి మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు చేపడతారు. అందులోభాగంగా ఈ నెల 30వ తేదీ సాయంత్రం రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహిస్తారు. అక్టోబరు 1వ తేదీన ప్రతి ఒక్కరూ ”ఓం నమో నారాయణాయ” అనే మంత్రాన్ని సామూహికంగా ఆలయాలు, యోగా కేంద్రాలు, నివాసాల్లో పఠిస్తారు. 2వ తేదీన నగర సంకీర్తన కార్యక్రమాలు చేపడతారు. దీక్ష పరిసమాప్తం అయ్యే చివరి రోజు 3వ తేదీన ఆలయాల్లో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.




# యూనివర్సిటీలకు ఐదేళ్ల యాక్షన్ ప్లాన్

పెరుగుతాయని చెప్పారు. యూనివర్సిటీల్లో అధ్యాపకులు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్లు జారీచేయాలని ఆదేశించారు. మారుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కోర్సులు, కరిక్యులమ్ మార్చాలని, ఇందుకోసం దేశవిదేశాల్లో అధ్యయనం చేసి వచ్చే ఏడాది నుంచి కరిక్యులమ్‌లో మార్పులు చేయాలని ఆదేశించారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో ప్రస్తుతం 36 శాతం ఉందని, దాన్ని 2029 నాటికి 60 శాతానికి పెంచాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. విద్యార్థుల సర్టిఫికెట్లు నవంబరులో డీజీ లాకర్‌లో పెట్టాలని సీఎం ఆదేశించారు. విద్యార్థులకు జాయింట్ డిగ్రీ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. యూనివర్సిటీలకు ప్రస్తుతం ఎనిమిది రకాల చట్టాలున్నాయని, వాటి స్థానంలో ఒకే చట్టం తీసుకురావాలని ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనకు సీఎం ఆమోదం తెలిపారు. అలాగే ఐఐఈ, ఐఐఎంలలో మాదిరి యూనివర్సిటీల్లో బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ చైర్‌పర్సన్‌లుగా ప్రముఖ పారిశ్రామికవేత్తలను నియమించాలన్నారు. పీపీపీ విధానంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. టాలెంట్ డెవల్‌పమెంట్ అండ్ ఎడ్యుకేషన్, ప్రమోట్ స్టార్టప్ ఎకో సిస్టం, రిసెర్చ్ అండ్ డెవల్‌పమెంట్, గవర్నెన్స్ అండ్ ఎథిక్స్ అంశాల ప్రాతిపదికన యూనివర్సిటీ ఏర్పాటు జరగాలని ఆదేశించారు. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు రావాలని, దీనికోసం ఓ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యూనివర్సిటీలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి వాటి ప్రతిష్టను దెబ్బతీసిందని, ఇప్పుడు సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. సమీక్షలో మంత్రి నారా లోకేశ్, ఉన్నతాధికారులు సౌరభ్ గౌర్, పోలా భాస్కర్, గణేషకుమార్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

**ఆర్టీజీ ద్వారా పౌర సేవలపై ప్రత్యేక ప్రాజెక్టు**

రియల్ టైం గవర్నెన్స్ ద్వారా పౌరసేవలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడంపై 100 రోజుల్లో ప్రత్యేక ప్రాజెక్ట్ సిద్ధం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతి సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉన్న రియల్ టైం గవర్నెన్స్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. 2024లో ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసారి మంగళవారం ఆర్టీజీ సెంటర్‌ను సందర్శించారు.

**నేడు వరద బాధితులకు పరిహారం**

అమరావతి, సెప్టెంబరు 24: విజయవాడలో వరద బాధితులకు రాష్ట్రప్రభుత్వం బుధ వారం నష్టపరిహారాన్ని అందించనుంది. సీఎం చంద్రబాబు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ నుంచి నేరు గా నష్టపరిహారం సొమ్మును బాధితుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఎన్యూమరేషన్ పూర్తి కావడంతో అర్హులైన బాధితులందరికీ వారి ఖాతాల్లో పరిహారం డబ్బులు జమ చేయనుంది. వరదలతో నష్టపోయిన వాహనాలకు బీమా చెల్లింపులు కూ డా ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని సంబంధి త అధికారులను సీఎం ఆదేశించారు. భారీ వర్షాల తో రాష్ట్రవ్యాప్తంగా 16 జిల్లాల్లో ఆస్తులు, పంటల కు తీవ్ర నష్టం వాటిల్లింది. బుడమేరు వరదలకు విజయవాడలో పలుప్రాంతాలు ముంపునకు గురై, ప్రజలు అతలాకుతలమైన విషయం తెలిసిందే.

# ముడా కేసులో సిద్ధరామయ్యకు షాక్

## నిస్సందేహంగా దర్యాప్తు అవసరమని హైకోర్ట్ వ్యాఖ్య



బెంగళూరు: మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టు మంగళవారం గట్టి షాక్ ఇచ్చింది. ఆయన సతీమణికి 14 స్థలాల కేటాయింపులో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయనపై దర్యాప్తు జరిపేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఇచ్చిన అనుమతిని సిద్ధరామయ్య సవాల్ చేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పిటిషన్‌లో వివరించిన అంశాలపై నిస్సందేహంగా దర్యాప్తు అవసరమని తెలిపింది. స్థలాల లబ్ధిదారు పిటిషనర్ కుటుంబ సభ్యురాలేనని గుర్తు చేసింది. ఈ కేసులో విచారణను నిలుపుదల చేయాలని ప్రజా ప్రతినిధుల కోర్టుకు గత నెల 19న జారీ చేసిన తాత్కాలిక ఆదేశాలను మంగళవారం రద్దు చేసింది.

**న్యాయ నిపుణులతో సంప్రదిస్తా: సిద్ధూ**

హైకోర్టు తీర్పుపై సిద్ధరామయ్య స్పందిస్తూ, తాను స్థలాల కేటాయింపు కేసులో దర్యాప్తును ఎదుర్కొనేందుకు సందేహించబోనన్నారు. అయితే, ఇటువంటి దర్యాప్తునకు చట్టం అనుమతిస్తుందా? లేదా? అనే అంశంపై న్యాయ నిపుణులతో చర్చిస్తానని చెప్పారు. తనకు రాజ్యాంగం, చట్టాలపై నమ్మకం ఉందని, అంతిమంగా సత్యమే విజయం సాధిస్తుందని తెలిపారు. బీజేపీ, జేడీఎస్‌ల ప్రతీకార రాజకీయాలకు వ్యతిరేకంగా న్యాయ పోరాటం కొనసాగుతుందన్నారు.

**సిద్ధూ రాజీనామాకు బీజేపీ డిమాండ్**

హైకోర్టు తీర్పు నేపథ్యంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేసింది. ముడా కేసులో స్వతంత్ర, స్వేచ్ఛాయుత దర్యాప్తునకు మార్గం సుగమం చేయాలని కోరింది. బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, గవర్నర్ ఆదేశాలను హైకోర్టు సమర్థించిందన్నారు.



# బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం

ముషీరాబాద్, వార్తమిర్రర్ : హైదరాబాద్‌లోని వివిధ వార్తా సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లు టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. చీఫ్ గెస్ట్ గా కె శ్రీనివాస్ రెడ్డి గారు హాజరయ్యారు సమావేశంలో ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు కేటాయెంచాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కె శ్రీనివాస్ రెడ్డిని కోరారు. నగరంలోని వివిధ వార్తాపత్రికలలో పనిచేస్తున్న ఉద్యోగులు వార్తాపత్రికల ప్రచురణలో తమ పాత్రల ప్రాముఖ్యతను తెలియజేసారు మరియు వర్కింగ్ జర్నలిస్టులతో సమానంగా సంక్షేమ పథకాలు మరియు ప్రయోజనాల రూపంలో తమ సహకారాన్ని గుర్తించాలని కోరారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ, టీయూడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు టి.కోటిరెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలుపుతూ ఆర్టిస్టులు, లైబ్రేరియన్లు, స్కానింగ్ ఆపరేటర్లు అందరూ న్యూస్‌రూమ్‌లలో అంతర్భాగమని, వార్తాపత్రికల తయారీలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. బి శ్రవణ్ కుమార్, భాను ప్రసాద్ సింగీతం ఆధ్వర్యంలోని వివిధ శాఖల ఉద్యోగులు కె శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కె శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులుగా ఆర్టిస్టులు, స్కానింగ్ ఆపరేటర్లు, లైబ్రేరియన్లందరికీ అర్హులైన అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు.

# 'ఎన్నారై' మోసానికి ముగింపు పలకాల్సిందే

## పంజాబ్‌లో యూజీ మెడికల్ అడ్మిషన్లలో కోటా విస్తరణకు సుప్రీంకోర్ట్ నిరాకరణ



న్యూఢిల్లీ: అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్, డెంటల్ అడ్మిషన్లలో ఎన్నారై కోటా పరిధిని విస్తరిస్తూ తీసుకున్న నిర్ణయంపై పంజాబ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులోనూ చుక్కెదురైంది. ఈ మోసానికి ముగింపు పలకాల్సిందేనని సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 15 శాతం కోటా కింద ఎన్నారైల దూరపు బంధువులైన అత్త, మామ, బామ్మ, తాత, కజిన్స్ వంటి వారిని చేర్చుకునేందుకు ఎన్నారై కోటాను విస్తరిస్తూ ఆగస్టు 20న పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 10న ఈ ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. దీంతో పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. మంగళవారం దీనిని విచారించిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. మోసానికి ముగింపు పలకాల్సిందేనని, దీనివల్ల మూడు రెట్లు ఎక్కువ మార్కులు వచ్చిన వారు అడ్మిషన్ కోల్పోతారని పేర్కొంది.

# 'మూసీ' నిర్వాసితులకు డబుల్ ఇళ్లు!

వేగంగా చేపట్టాలన్నారు. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. దసరాలోపు మెట్రో విస్తరణపై పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలన్నారు.

**నేటి నుంచే 'మూసీ' పునరావాస ప్రక్రియ!**

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులయ్యే కుటుంబాలకు 16 వేల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ రివర్ బెడ్ (నదీ గర్భం), బఫర్ జోన్లలో నివాసమున్న వారికి పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగిస్తారు. మూసీ ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన నేపథ్యంలో.. పునరావాస ప్రక్రియను బుధవారం ప్రారంభించనున్నారు. 10,200 మందిని నిర్వాసితులుగా గుర్తించారు. బుధవారం నుంచి రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు.. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎక్కడెక్కడ డబుల్ బెడ్రూమ్ ఇళ్లను కేటాయించారో వివరించనున్నారు. తొలుత రివర్ బెడ్‌లోని 1,600 ఇళ్లను తొలగిస్తారు. వారిలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తారు. ఇక మూసీ బఫర్‌జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే సదరు నిర్మాణ ఖర్చుతోపాటు పట్టా ఉన్న భూమి విలువను పరిహారంగా చెల్లిస్తారు. డబుల్ బెడ్రూమ్ ఇంటిని కూడా కేటాయిస్తారు.

# ఆ 3 రాష్ట్ర రోడ్లను హైవేలు చెయ్యండి

నిధులు మం జూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రిని ఢిల్లీలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కోకాపేట్ ఓఆర్ఆర్ జంక్షన్–శంకర్‌పల్లి–మోమిన్‌పేట్–మర్పల్లి–బుదేరా రోడ్డు, తాండూరు–పెద్దేముల్–కోట్‌పల్లి–మోమిన్‌పేట్–సదాశివపేట రోడ్డు, వికారాబాద్–మోమిన్‌పేట్ రోడ్లను హైవేలుగా అభివృద్ధి చే యాలని విన్నవించారు. అలాగే, సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ పథకం(సీఆర్ఐఎఫ్) కింద తాండూరు– ధారూరు రోడ్డుకు రూ.45 కోట్లు, కొత్తగడి–బంట్వారం రోడ్డుకు రూ.50 కోట్లు, కేసారం–తొరమామిడి రోడ్డుకు రూ.60కోట్లు, వికారాబాద్– ధారూరు రైల్వేస్టేషన్ రోడ్డుకు రూ.55 కోట్లు, బషీరాబాద్–మైల్వార్ రోడ్డుకు రూ.35 కోట్లు, మారేపల్లి–మదనాంతపూర్ రోడ్డుకు రూ.40 కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు–రాంపల్లి–బంట్వారం రోడ్డుకు రూ.30 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, ఎన్‌హెచ్– 63 విస్తరణ, కొత్త రహదారి నిర్మాణానికి కేంద్ర ఉపరితల రవాణా శాఖ రూ. 100 కోట్లు మంజూరు చేసిందని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. మరోపక్క, ఢిల్లీ పర్యటనలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

**సుస్థిరాభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం**

న్యూఢిల్లీ, సెప్టెంబరు24 : తెలంగాణ సుస్థిరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటున్నాయని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన న్యూఢిల్లీలో మంగళవారం జరిగిన పదో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ సదస్సులో 'సుస్థిరాభివృద్ధిలో శాసన వ్యవస్థల పాత్ర' అంశంపై గడ్డం ప్రసాద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుస్థిరమైన అభివృద్ధి కోసం తెలంగాణ శాసనసభ రూపొందించిన చట్టాలే వివిధ రంగాల్లో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టాయని తెలిపారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేయడం రాష్ట్రంలో అన్ని వర్గాల సాధికారతకు ఉపయోగపడిందని పేర్కొన్నారు.



## రాజ్ భవన్ లో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తో మంత్రి సీతక్క భేటీ

ములుగు, సెప్టెంబర్ 24, వార్త మిర్రర్,

ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022 లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని గవర్నర్ కు వినతి పత్రం సమర్పించిన సీతక్క సాంకేతికపరమైన చిక్కులతో ఇంతకాలం పెండింగ్లోనే ములుగు మున్సిపాలిటీ బిల్లు గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి నోచుకోని ములుగు తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని చేర్చిన గత ప్రభుత్వం అదే బిల్లులో %+నవీజ% చట్టానికి సవరణలు ప్రతిపాదించిన గత ప్రభుత్వందీంతో గందరగోళంగా ములుగు మున్సిపాలిటీ బిల్లు సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును పాస్ చేసిన గత ప్రభుత్వం న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపిన గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ దీంతో పెండింగ్ లోనే ములుగు మున్సిపాలిటీ బిల్లు బిల్లు వివరాలు గవర్నర్ కి అంద చేసి ములుగు కి మున్సిపాలిటీ హెూదా కల్పించే బిల్లు కి ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేసిన మంత్రి వర్యులు సీతక్క మంత్రి వెంట ఖానాపూర్ ఎంఎల్ఏ వేద్మ బొజ్జు ఉన్నారు

## అక్రమాలకు పాల్పడ్డ పినపాక తాసిల్దార్ ని విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకున్న కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు

**- ఆ తాసిల్దార్ అక్రమాలపై ప్రత్యేక అధికారిని నియమించి పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేయాలి**

**- బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్**



పినపాక: సెప్టెంబర్ 24 వార్త మిర్రర్,

ఏజెన్సీ నిబంధనలు అతిక్రమించి ఇష్టా రీతిన డబ్బులు దండుకున్న తాసిల్దార్ ని విడుదల నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ పాటిల్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పినపాకలో స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విధుల నుంచి తొలగించబడ్డ తాసిల్దార్ తోట సూర్యనారాయణ పార్లమెంటు ఎన్నికలకు ముందు పదవి బాధ్యతలు స్వీకరించాని.... స్వీకరించిన కొద్ది రోజులకే కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని తాసిల్దార్ కార్యాలయాన్ని కేజీల లెక్కన అమ్ముకున్నారని ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజన, గిరిజనేతర అని తేడా లేకుండా చట్టానికి విరుద్ధంగా పట్టాలు చేసి రూ.2కోట్ల అవినీతికి పాల్పడ్డాడని తమ దగ్గర సమాచారం ఉందని తెలిపారు. ఎకరాకు లక్ష నుండి రెండు లక్షలు తీసుకొని వారసత్వ పట్టాలు మంజూరు చేసినాడు. గత రెండు మూడు సంవత్సరాలు, ఇటీవల కొన్ని గిరిజనుల నుంచి గిరాజనేతరులు కొనుగోలు చేసిన భూములకు సైతం పట్టాలు చేసి పాసుబుక్కు ఇప్పించారని అన్నారు. సూర్యనారాయణ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో భూములకి ఇచ్చిన అన్ని పట్టాదారు పుస్తకాలపై విచారణ చేయడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ ని భవాని శంకర్ కోరారు. ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అధికారులు దోచుకోవడం తగదని... నిస్వార్థంగా సేవలించాలని ఆయన అధికారులకు సూచించారు.

## పెన్షనర్స్ భవన్ లో తెలంగాణ పి ఆర్ టి యు మండల సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**అధ్యక్షులుగా సురేంద్ర మోహన్ సాగర్- ప్రధాన కార్యదర్శిగా ఇస్తారి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 24

భువనగిరి పట్టణంలో పెన్షనర్స్ భవన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పి.ఆర్.టి.యు టి.ఎస్ మండల సర్వసభ్య సమావేశంలో కె.చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు, సమావేశంలో పి.ఆర్. టి.యు -టి ఎస్ భువనగిరి మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా ఎం.సురేంద్ర మోహన్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా పి ఇస్తారి. అసోసియేట్ గా వి.రమేష్. మహిళ ఉపాధ్యాయురాలుగా శ్రీమతి వై.శోభా, ఉపాధ్యక్షులుగా డి.రామచంద్రం, మహిళ కార్యదర్శిగా శ్రీమతి సి. స్రవంతి, కార్యదర్శిగా కె.కనకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు, ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా పి ఆర్ టి యు-టి.ఎస్ సభ్యులు 120 మంది పైగా పాల్గొన్నారు ప్రత్యేక అతిధులుగా జిల్లా అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్ రావు. ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, పత్రిక సంపాదకులు. జిల్లా ఉపేందర్ రావు, జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు, మోటే సత్తయ్య, జిల్లా గౌరవాధ్యక్షులు పైళ్ల కరుణాకర్ రెడ్డి. ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి నరసింహారెడ్డి, నిరంజన్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వీరారెడ్డి, రాష్ట్ర నాయకులు కడారి నర్సిరెడ్డి, కొండల్ రెడ్డి సీనియర్ సహాయకులు శశి కుమార్, ముత్యం రాములు, హిరియ నాయక్, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, కృష్ణయ్య, ఆనందం, కోమటిరెడ్డి మోహన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు




## ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ కార్యక్రమంలో మాస్టర్ స్వామి కి జ్ఞాపికను అందజేసిన ఛాంపియన్షిప్ నిర్వాహకులు

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 24

యూసుఫ్గూడ లో కొట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఫస్ట్ నేషనల్ లెవెల్ కరాటే చాంపియన్షిప్ ,పోటీలు నిర్వహించగా పోటీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను కరాటే లో మెడల్స్ రావడానికి కృషి చేసిన మాస్టర్ స్వామిని వేదికపైకి ఆహ్వానించి జ్ఞాపికను నిర్వాహకులు అందజేశారు, ఈ సందర్భంగా మాస్టర్ స్వామి మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినీ, విద్యార్థులు యువత ఆత్మరక్షణకై కరాటే శిక్షణ పొందాలని తెలిపారు. ఆత్మ రక్షణకు శరీర దృఢత్వానికి ఆత్మవిశ్వాసంతో సమాజంలో బతకడానికి కరాటే ఎంతో అవసరమని తెలిపారు మాస్టర్ స్వామి

# ప్రజల పాలనలో ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా....?

**రైతు భరోసాను వెంటనే అమలుపరచి అర్హులైన వారందరికీ ఋణ మాఫీ చేసి ఇళ్లస్థలాలు ఇవ్వాలి**

**విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి**




మిర్యాలగూడ, సెప్టెంబర్:-24 (వార్త మిర్రర్) రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోరా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పారిశుధ్యం లోపించి విష జ్వరాలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాల సోకి అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య దోపిడిని అరికట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ వైద్య బృందాలను పంపించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని, పంటలు ఎండిపోకుండా సాగునీరు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాలు అమలు అయితే కార్మికుల హక్కులు హరించిపోతాయని పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఆ ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతుందని రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ అప్పులను ఆశ్రయిస్తున్నారని, వెంటనే రైతుబంధు ఆర్థిక సాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు వృధాగా ఉన్నాయని వాటిని లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. మిర్యాలగూడ నల్గొండ ప్రాంతాలలో అంతర్గత డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, దాని ఫలితంగా మురుగునీరు రోడ్లపై చేరి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అరులైన వారందరికీ, జర్నలిస్టులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఎండి అంజాద్,లక్ష్మీనారాయణ, దయానంద తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ ఒన్ గా చేద్దాం... ఎమ్మెల్యే బిఎల్ఆర్

## లికార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి..సబ్ కలెక్టర్ అమిత్



మిర్యాలగూడ ,సెప్టెంబర్ 24:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేయాలని, తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ ఒన్ గా తీర్చిదిద్దుదామని దానికి మీ అందరి సహకారం చాలా అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాలులో జరిగిన వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతీ సిబ్బంది విభాగాల వారీగా సమస్యలను తెలియజేస్తే మీ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఈరోజు సబ్ కలెక్టర్ విచ్చేసారని అన్నారు.అలాగే మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పిదాలను మరల పునరావృతం కాకుండా చాలా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.అలాగే మున్సిపల్ సిబ్బంది అందరూ నాయకుల కోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఆయన కోరారు.మున్సిపల్ ఉద్యోగం అనేది ఒక గొప్ప సామాజిక బాధ్యత కావున అలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి మీ సమస్యలు పరిష్కరిస్తాను ప్రజలకు మీరు సహకరించాలని అన్నారు. అలాగే అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ టీ5కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమానికి మీ అందరి సహకారం అందించాలన్నారు. అలాగే రానున్న తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలలో కూడా ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ పారిశుధ్య, నీటిసరఫరా, వీధిదీపాల విభాగాల వారీగా తమ సమస్యలను తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ ఎం.అమిత్ నారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు మున్సిపల్ సిబ్బంది తెలిపిన ప్రతిఒక్క సమస్యను పరిగణనలోకి తీసుకున్నామనీ ఆయన తెలిపారు. అతి త్వరలోనే మున్సిపల్ కమిషనర్ ని సంప్రదించి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.. అలాగే మనం అందరం కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీనీ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిఇఇ వెంకన్న, ఎఇ వినోద్, ఆర్ఓ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలోపేతం చేద్దాం . దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపిద్దాం

**- సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 24

నారాయణపూర్ మండలం అల్లం దేవి చెరువు గ్రామపంచాయతీ పరిధిలోని 86,87 పోలింగ్ బూతులలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది,దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా వెళుతూ పటిష్టమైన ఆర్థిక అభివృద్ధిని సాధిస్తూ అన్ని రంగాలలో దేశం అభివృద్ధి బాటలో నడిపిస్తున్నటువంటి నరేంద్ర మోడీ గారి నాయకత్వాన్ని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క దేశభక్తుడు భారతీయ జనతా పార్టీలో సభ్యత్వ నమోదు చేసుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, సభ్యత్వ ప్రముఖ భాస్కర్ నరసింహ గౌడ్, జక్కర్తి బిక్షం సహ ప్రముఖులు నరే సుర్వి లింగస్వామి గౌడ్, భూత అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్, వంటల గణేష్ యాదవ్,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సుర్వి వినయ్ గౌడ్ సుర్వి రవి గౌడ్, సుర్వి వెంకటేష్ గౌడ్ ,జంగయ్య గౌడ్ శేఖర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, అన్యాలపు లింగస్వామి మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



## ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీ మార్కెటింగ్ సౌకర్యం ప్రభుత్వం కలిపిస్తుంది

**- జిల్లా హార్టికల్చర్, పట్టుపరిశ్రమ శాఖాధికారి సాయిబాబా**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24:- (వార్త మిర్రర్) ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉందని నల్లగొండ జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖాధికారి వివిఎస్ సాయిబాబా అన్నారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయం అవరణలోని రైతువేదికలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ తోటలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ సబ్సిడీ ఉందని, అదేవిధంగా మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగును ఆషామాషీగా తీసుకోవద్దని, పంట వేసిన నాలుగేళ్ల అనంతరం దిగుబడి వస్తుందని సీనియర్ ఆగ్రోణమిస్ట్ సుబ్బారావు అన్నారు. నాలుగేళ్లలో అంతర పంటలు పండించుకోవచ్చని ఆయన తెలిపారు. దిగుబడి ప్రారంభమైన అనంతరం ఎకరాకు 10 నుండి 15 టన్నులు గెలలు వస్తాయని టన్ను 12,000 నుండి 15,000 రూపాయల వరకు ధర వస్తుందని, ఎకరాకు రూ.1.2లక్షల నుండి రూ 1.5లక్షల ఆదాయం వస్తుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ హార్టికల్చర్ ఆఫీసర్ నసిమా, శ్యాంసుందర్ రెడ్డి, రవినాయక్, మురళి నల్లగొండ, సూర్యాపేట జిల్లాల పతంజలి హెడ్ బి.యాదగిరి, జిల్లా మేనేజర్ రవీందర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్ రైతులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్24,వార్త మిర్రర్, లీగల్ న్యూస్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సూచించారు. జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. కోర్టు ఆవరణలో ఉన్న చెత్తను న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తొలగించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం గాంధీ జయంతి సందర్భంగ జిల్లా కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమంను నిర్వహించుకోవడం మంచి పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, ఏపీపీలు పివిడి లక్ష్మి, ఎన్.లావణ్య, విశ్వశాంతి, నాగలక్ష్మి, లాడ్స్ ఊట్కూరు పురుషోత్తమరావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, ఏపూరి బాబురావు, కటికం పుల్లయ్య అనుబ్రోలు రాంప్రసాదరావు, పిట్టల రామారావు, మల్లెల ఉషారాణి, మెండు రాజమల్లు, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఉద్యోగులు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, మీనా కుమారి, ప్రమీల, కృష్ణకుమారి, యాధా రమణ, దీకొండ రవి, ఉష, సిస్టమ్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా భాద్యతగా విధులు నిర్వర్తించాలి

**– లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24,వార్త మిర్రర్,ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరగకుండా నిత్యం పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.నేర విచారణలో జాప్యం జరగకుండా బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా బాధ్యతగా పనిచేయాలని సూచించారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అదే సమయంలో పోలీస్ స్టేషన్కు వచ్చిన బాధితులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమణారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి

## ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

## స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ.నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.




ములుగు, సెప్టెంబర్ 24,వార్త మిర్రర్, రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రోసిడ్యూర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చుని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు.నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. మెదక్ –నిజామాబాద్ –అదిలాబాద్ –కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న , పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి

# రూ. 50కోట్లు విడుదలకు అంగీకారం -విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి



సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 24.....రాష్ట్రంలోని పాడి రైతుల శ్రేయస్సు కోసం రూ.50కోట్లను సీఎం రేవంత్ రెడ్డి చొరవతో విడుదల చేసేందుకు అంగీకరించారని తెలంగాణ డెయిరీ డెవలప్ మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లాలాపేట్ లోని విజయ డెయిరీ కార్యాలయంలో చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గతంలో ఎన్నడు లేని విధంగా సీఎం రూ.50 కోట్లను ఇచ్చేందుకు ఒప్పుకున్నారని త్వరలో డెయిరీకి అందనున్నట్లు చెప్పారు. రైతులకు చేయుత నిచ్చేందుకు సీఎం ముందుకురాడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేయనున్న రూ.50 కోట్లతో పాడి రైతులకు త్వరలోనే బిల్లులు చెల్లించబోతున్నట్లు వెల్లడించారు. పాడి రైతులకు ఇచ్చే ప్రోత్సాహక బిల్లులు గత జులై నెల నుంచి మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని వారికి రెండు విడుతల్లో చెల్లిస్తామని హామి నిచ్చారు. హైదరాబాద్ నగరంలో పక్క రాష్ట్రాల డెయిరీలు తక్కువ ధరలకే పాలు పాల ఉత్పత్తులు విక్రయిస్తుండటంతో విజయ డెయిరీ ఉత్పత్తుల అమ్మకాలు పడిపోయాయని తెలిపారు. నిత్యం 4.20 లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నామని చెప్పారు. విజయ డెయిరీ ద్వార నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను విక్రయిస్తున్నామని పేర్కొన్నారు. లాభాపేక్షలేకుండా నాణ్యమైన పాల ఉత్పత్తులను అందజేయడంతో పాటు రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. నష్టాలో ఉన్న డెయిరీని ఖర్చులను తగ్గించుకుంటూనే భవిష్యత్ లో లాభాల బాటలోకి తీసుకొచ్చేందుకు ప్రణాళికలను సిద్దం చేస్తున్నామని పేర్కొన్నారు. నష్టాల నుంచి గట్టెక్కించేందుకు మార్కెటింగ్ పై దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వం రంగసంస్థలకు, విద్యాసంస్థలు, దేవాలయాలకు విజయ పాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందన్నారు. ఇప్పటికే కొన్ని సంస్థలకు సర్క్యులర్ జారీ అయ్యింద న్నారు. డెయిరీలో చిన్న చిన్న లోటు పాట్లు ఉన్నాయని త్వరలో వాటిని అధిగమిస్తామని చెప్పారు. పాలను ఇతర డెయిరీల కన్న ఎక్కువ ధరకు తాము కొనుగోలు చేసి రైతులను లాభం వచ్చేవిధంగా చర్యలను తీసుకుంటున్నామని వెల్లడించారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్,ఫీజు నెంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## విద్యార్థుల భవిష్యతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు




దేవరకొండ సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో మంగళవారం నాడు వివిధ ప్రభుత్వ,ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా హాజరైన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.....రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫిజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రూ. 8000 కోట్ల పైగా రూపాయలు పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ , ఇంజనీరింగ్, బీఈడీ, ఎంబీఏ , బీఫార్మసీ వివిధ టెక్నికల్ రంగాలకు సంబంధించిన విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని ఆయన అన్నారు. ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను మనోవేదన గురి చేస్తూ మీ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ రాలేదు కావున మీ కళాశాల ఫీజు మొత్తం కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని చెప్పి కరాకండిగా చెప్పి దౌర్జన్యాన్ని ప్రదర్శిస్తున్నారని, ఇదేమిటి అని విద్యార్థులు అడగగా దాష్టకంగా చూపిస్తున్నారన్నారు.బోధన ఫీజులు ఉపకార వెతనాల బకాయిలు నాలుగేళ్లుగా విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల దొంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 8000 కోట్లకు చేరుకున్నాయి దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారింది అని అన్నారు. ఎక్కడ టోకెన్లు అక్కడే ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో జారీ చేసిన దాదాపు టోకెన్లను అక్కడే ఉన్నాయి అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో ఈ ప్రభుత్వం కూడా అదే విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం 270 రోజులు పాలనలో విద్యా రంగానికి ఓరిగిందేమి లేదని ఆయన అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీజీ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే అమలు చేయాలని,ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల, ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని విద్యార్థుల సమస్యలపై స్పందించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం వివిధ కళాశాలల ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనమల సాయి, డివిజన్ సమితి సభ్యులు పల్లె కిరణ్,జల్లెల్ల అనిల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సిమర్ల వంశీ,పల్లె దినేష్,జక్కుల హరీష్, ముడిగా శంకర్, ఎన్ స్టాలిన్, షేక్ లతీఫ్, ప్రశాంత్,డి గిరిజ, బి స్వాతి, ఎన్ అశ్విని,స్పందన, సిహెచ్ నవ్య, రమేష్ పాల్గొన్నారు.




## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 24:( వార్త మిర్రర్)

ప్రజలకు. కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యర్యంలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి. సంక్షేమ కార్యక్రమలను ప్రజల వద్దకు చేర్చాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు . నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా ఏంపికై న కరెంటోతూ శ్రీనివాస్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గా ఏంపికైన మందుగుల బాలకృష్ణ ను. జిల్లా ప్రధాన కార్యదర్శిలు గా ఏంపిక కాబడిన గుత్తా ప్రేమ్ చెందరరెడ్డి. కరెంటోతూ బిక్షపతి నాయక్. జిల్లా కార్యదర్శిలు గా అయినా ఏపూరి సతీష్. నోముల మాధవరెడ్డి.ఏర్పుల సుదర్శన్ లను శాలువా తో సన్మానం చేశారు. నియోజకవర్గం లొ అభివృద్ధి కార్యక్రమలను పరుగులు పెట్టించే పనిలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారని అందులో అందరం భాగస్వాములు కావాలన్నారు. నియోజ కవర్గంలొ ని గ్రామాలలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు 57 కోట్లు ను మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.దీంతో లో ఓల్టేజి సమస్య. కొత్త ట్రాన్సఫర్ ఏర్పాటు. లూజ్ లైన్ల పరిష్కారం కానున్నాయి తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కత్తుల లక్షయ్య.మాజీ సర్పంచ్ లు రెడ్యానాయక్. జగన్.నాయకులు లాలు.బిక్షమ్. మాధవ్. మల్లయ్య.నరేష్.గోపాల్.తదితరులు ఉన్నారు.




# వరల్ వైడ్ బుక్ ఆఫ్

# రికార్డ్ బ్రేక్ చేసిన నారాయణపురం వాసి

## 15.8 సెకండ్లలోనే భారత దేశ రాష్ట్రాలు ,రాజధానుల పేర్లను చెప్పిన కుర్రాడు

## డాక్టర్ రాపర్తి నవీన్ కుమార్, శ్వేత దంపతులు కుమారుడు రాపర్తి మను శ్రీరామ్

సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 24(. వార్త మిర్రర్.)

భారతదేశ రాష్ట్రాలు, రాజధానులను 15.8 సెకండ్లలో చెప్పివరల్డ్వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్లో చోటు దక్కించుకున్నా.మిర్యాలగుడ పట్టణం లో సంస్కృతి పాఠశాల లో 4వ తరగతి చదువుతున్నఎనిమిది సంవత్సారాల ఈ బుడతడు. ఈ క్రమంలో అంతకు ముందు ఉన్న దేశం లో రాష్ట్రాలు రాజధానులను వెల్లడించిన రికార్డ్ 19 సెకండ్లుగా నమోదై ఉండగా ప్రస్తుతం మను శ్రీరామ్ 15.8 సెకండ్లలోనే చెప్పి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాడు. కాగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఆన్లైన్ ద్వారా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన మను శ్రీరామ్ కు సంస్థ నిర్వాహకులు కొరియర్ ద్వారా అవార్డును పంపించడం జరిగింది...ఈ ఘనత పై కుటుంబ సభ్యులతో పాటు పలువురు ప్రముఖులు అభినందిస్తున్నారు



## శ్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 24.

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ ప్రాంతములోని, భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో మంగళవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కలదేవి గోపాల్, పిట్ట మధు, మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, గుండోజి సందేశ్, పిట్ట హరీష్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, గోనె వినయ్, ఉశకోల హర్షవర్ధన్, మామిడాల సాయి, ఏంబేరి ఆకాష్, రాహుల్,గుడిసె శ్రీనివాస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కేటాయించండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24

జగిత్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో, ఎమ్ఎల్ సి జీవన్ రెడ్డిని ఇందిరా భవన్ లో కలిసి వినతి పత్రం అందజేసిన రాయికల్ మండలం అల్లీపూర్ రైతు మిత్ర ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅల్లిపూర్ పరిసర గ్రామాల రైతులు నాబార్డ్ వారి సౌజన్యంతో అల్లిపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ స్థాపించడం జరిగిందనీ, ఇప్పటివరకు 500 మంది రైతులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందనీ, కంపెనీ ఎరువులు విత్తనాలు లైసెన్సులు పొంది తక్కువ ధరకు విత్తనాలు ఎరువులు రైతులకు అందజేస్తున్నాం అని రైతులకు మరింత సౌకర్యం గాను మరియు లాభదాయకంగానూ ఉండుటకు ధాన్యం కొనుగోలు అమ్మకం నిర్వహించుటకు అల్లీపూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాకు కేటాయించాలని ఈ సంఘ బలోపేతానికి సహకరించగలరని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే , సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, ఎంఎల్ సి అల్లిపూర్ రైతు మిత్ర ఫార్మార్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్లు కొండపలుకుల రత్నాకర్ రావు, పుప్పాల రాజారెడ్డి, అంబారి వెంకటేష్, అత్తినేని రాజన్న, ఓరుగంటి రాజలింగం, దూలూరి సాయి, మెక్కొండ రాంరెడ్డి, బొజ్జ దేవేందర్ రావు, తిరుమల శంకర్, సీఈఓ కే.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బారాస ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల రోడ్డున పడ్డాం

### కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకునేలా చూడాలిని వినతి

### తహశీల్దార్లకు వినతిపత్రం అందజేసిన 55 నుండి 61 వయస్సు గల పూర్వ విఆర్ఏ లు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24

గత బారాస ప్రభుత్వం విఆర్ఏ ల సర్దుబాటు కోసం ఇచ్చిన జి.ఓ 81 ,85,98 వలన ప్రమోషన్ పొంది 55 నుండి 61 వయస్సు మధ్య గల వృద్ద విఆర్ఏ కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం లో దాదాపు గా 2500 దళిత కుటుంబలు రోడ్డున పడ్డాయ్ , తక్కువ సర్వీస్ చేసి ,ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవి విరమణ పొందుతూ ఉన్న ఒక్క ఆర్థిక వనరు కొలిపోయి కుటుంబ పోషణ భారం అయ్యి తినడానికి తిండి లేక రోడ్డున పడ్డే పరిసితి ఏర్పడింది ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు 600 మంది రిటర్మెంట్ అయ్యారు ఇంకా ఇతర సమస్యల తో కూడా బాధ పడుతున్నాం కావున మీరు మా యందు మానవీయ కోణంలో ఆలోచించి, మేము 100 ల సంవత్సరాలు గా గ్రామాల్లో చేస్తున్న వేట్టి చాకిరిని గుర్తించి గత ప్రభుత్వం లో జరిగిన అన్యాయన్నీ రెవెన్యూ శాఖ మంత్రి తో ఈ నెల 29 వ తేదీన జరిగే సమావేశంలో మా సమస్య గురించి వారికి వివరించి ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వందృష్టి కి తీసుకవెళ్లి తక్కువ సర్వీస్ చేసి ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటర్మెంట్ అవుతు రోడ్డున పడుతున్న 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ విఆర్ఏ 2500 ల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేసి మా దళిత కుటుంబలకు న్యాయం జరిగే విధంగా చూడాలి అని 55 నుండి 61 వయస్సు మధ్య గల పూర్వ విఆర్ఏ లు రాష్ట్ర వ్యాప్తంగా వినతిపత్రలు అందజేశారు .



# వరి,మొక్కజొన్న పంటలను

# పరిశీలించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులు.

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 24: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని వరి, మొక్కజొన్న పంటలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మంగళవారం రోజున పరిశీలించి సలహాలు రైతులకు ఇవ్వడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో కాండం తొలిచేపురుగు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు వరి దుబ్బుదశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరానికి 10 కేజీలు వేసిన రైతులు వరి పొట్ట దశలో క్లోరాంతరానిలీప్రోలు 0.3 మీ. లీ మందును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. సుడిదోమ ఉధృతి కనిపించినట్లయితే ఏసి ఫేట్ 1.5 గ్రా లేదా డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రా మందును లీటర్ నీటిలో కలిపి కాండం తడిచే విధంగా పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సురేందర్ నాయక్, నరేందర్, అనిల్ , సాయి ప్రియ, స్రవంతి , రైతులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య వాహనాలను పంపిణీ చేసిన మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 ....మెట్టుగూడ డివిజన్ వార్డు కార్యాలయంలో మంగళవారం పారిశుద్ధ కార్మికుల కోసం ఏర్పాటుచేసిన పారిశుద్ధ్య వాహనాలను కార్పొరేటర్ రాసూరు సునీత జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. డివిజన్ లో సమర్థవంతంగా, వేగవంతమైన క్లీనింగ్ ఉండేలా పారిశుద్ధ్య విభాగానికి పారిశుధ్య వాహనాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మెరుగైన పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల ద్వారా సమాజ శ్రేయస్సును నిర్ధారిస్తూ, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్వహించడానికి క్లీనింగ్ పరికరాలు తోడ్పడతాయని కార్పొరేటర్ రాసురి సునీత పేర్కొన్నారు.



## యువతకు ఆదర్శం విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 24.... విజయ డైరీ చైర్మన్ గా గుత్తా అమిత్ రెడ్డి బాధ్యత స్వీకరించిన సందర్భంగా తన చాంబర్ లో టీపీసీసీ ఎస్టీసెల్ చైర్మన్, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్ రావు నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో అమిత్ రెడ్డి మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణిస్తూనే మరోపక్క వ్యాపారంలో కూడా రాణించాలని తెలియజేశారు. పెరుగుతున్న జనాభా దృష్ట వ్యాపార రీత్యా రంగాలలో అభివృద్ధి చెందాలని రాబోయే రోజుల్లో అన్ని రంగాలలో యువకులకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్, రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మన్ వి. భీంరావు నాయక్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రాథోడ్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## వనరుల పటంతో రైతులకు అవగాహన.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 24.

వ్యవసాయ అధికారులు వినూత్న కార్యక్రమం

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ కళాశాల విద్యార్థినులు గ్రామీణ విశ్లేషణాత్మక తులనం(పి ఆర్ ఏ) లో భాగంగా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో శనివారం సామాజిక వనరుల పటంతో రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ కాల చక్రం,మాట్రిస్ ర్యాంకింగ్, చపాతీ పటం,సమయ రేఖ తో పాటు వివిధ రకాల పటాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ సుష్మ, విద్యార్థినిలు ప్రవళిక, మేఘన, రమ్య, ప్రసన్న,రైతులు వెంకట్ రెడ్డి, రాజేశం, భూమేష్,వెంకట్ రెడ్డి, తిరుపతి,గంగరాజాం, చిన్న రెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు సామాజిక సేవలో భాగమైనప్పుడు మానవ జీవితం సార్ధకమవుతుంది

### కెఎన్ఎం డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ భీమార్జున్

మిర్యాలగూడ సెప్టెంబర్ 24:-( వార్త మిర్రర్) విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవలో పాల్గొనాలని, సామాజిక సేవ జీవితంలో భాగమైనప్పుడే మానవ జీవితం సార్థకమవుతుందని కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీ భీమార్జున రెడ్డి అన్నారు. జాతీయ సేవా పథకం దినోత్సవం (ఎన్ఎస్ఎస్ డే) సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవలో చురుకుగా పాల్గొని సామాజిక అవసరాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలోని రుగ్మతలను తొలగించడంలో, మాదక ద్రవ్యాల నిర్మూలనలో తమవంతు కృషి చేసి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, సమసమాజ స్థాపనలో తమ వంతు పాత్రను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు శివకృష్ణ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళికి ఓయూ ఉద్యోగ సంఘాల నేతల వినతి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 ....రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూలమైన మార్పులు తేవాలనే లక్ష్యంతో విద్యా రంగాన్ని పునరుద్ధరించాలని. దానికి కావలసిన మౌలిక వసతులతో పాటు నిధులు, నియామకాలు మరియు పరిపాలన పరమైన సంస్కరణలను తేవడానికి ఏర్పాటుచేసిన విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళి ఐ.ఏ.యస్. (రిటైర్డ్) ను ఓయూ మూడు ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి ప్రధానమైన వివిధ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా ఉస్మానియా విశ్వవిద్యాల యం లో 01-04-2001 నుండి 31-08-2004 మధ్యలో నియమితులైన ఉద్యోగులకు ఓ.పి.యస్ 01-09-2004 నుండి ఈరోజు వరకు నియమితులైన ఉద్యోగులకు సి.పి.యస్. లను వర్తింపజేయాలని,గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వలన ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కోఠి ఉమెన్స్ కాలేజీని మహిళా విశ్వవిద్యాలయంగా ప్రక టించి ఉస్మానియా యొక్క పరిధిని తగ్గించడం జరిగిందని అదనంగా తెలంగాణ విద్యార్థినిలకు ఒక్క సీటు కూడా పెరగడం జరగలేదన్నారు. దీనితో కోఠి మహిళా కళాశాలను తిరిగి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి అప్పగించి నూతన ప్రాంగణంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఉద్యోగులకు ఆరోగ్య భీమా స్కీం ను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రకటించాలని,ప్రజా స్వామ్య పద్ధతిలో విశ్వ విద్యాలయాలలో పాలక



మండలిలో బోధనేతర సిబ్బందికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరడమైనది. దీనితో పాటు విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న టైం స్కేల్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరడమైనది. దీనికి ఛైర్మన్ స్పందిస్తూ సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.



## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సన్మానం చేసిన ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమేష్ గౌడ్, రాంబాబు గౌడ్

ఎల్బీనగర్ 24 సెప్టెంబర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ ని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సాహెబ్ నగర్ హనుమాన్ ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ ఉమేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు ఇంచార్జి , గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పి. రాంబాబులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మహేష్ గౌడ్ నివాసంలో కలిసిన ఉమేష్ గౌడ్, రాంబాబు లను పార్టీ కోసం మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇప్పటినుండే కష్టపడి పని చేయాలని మహేష్ గౌడ్ సూచించారు.



## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ని కలిసి ఘనంగా సన్మానం చేసిన ఎల్బీనగర్ కాంగ్రెస్ సీనియర్ నేత ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

ఎల్బీనగర్ 24 సెప్టెంబర్

ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర నూతన పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని నార్సింగ్ లోని వారి నివాసము లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెంకటకృష్ణ, నగేష్ గౌడ్, కృష్ణ గౌడ్, మనీష్ గౌడ్,మీర్పేట్ కార్పొరేటర్ నవీన్ గౌడ్, మీర్పేట్ మాజీ ఎంపిటిసి ఎరుకల రవి గౌడ్,సిలమర్తి శేఖర్, పారంద స్వామి, ప్రశాంత్ , జాలా శివ యాదవ్, జాజుల కిషోర్, రవి చందర్, మండల శ్రీధర్ , చరణ్ రెడ్డి,, పాశం శ్రీకాంత్, శంకర్,నరసింహ గౌడ్, కోటి రెడ్డి, జంగయ్య , సామ సాయి, శాండీ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ ఆర్ డి వారు కొంచెం దృష్టి పెట్టండి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం, జి. ఓ రేట్ ప్రకారం ఇవ్వాలి

విశాఖపట్నం, వార్తమిర్రర్ పారిశ్రామిక ప్రాంతంలో పశ్చిమ నియోజకవర్గం లో ఎంతో పారిశ్రామిక అభివృద్ధి , ఒంద్ర ప్రభుత్వ సంస్థలైన , రాష్ట్ర ప్రభుత్వమరియు ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్నగల పని చేస్తున్న కార్మికులకు సమాన పనికిసమాన వేతనం ఇవ్వాలి. హెచ్పిసిఎల్ ,షిప్పియార్డు, డాక్ యార్డు,కోరమండల్తదితర పరిశ్రమంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంస్థలున్నా పరంగా కాంట్రాక్ట్ కార్మికులకు జీవో రేట్ ప్రకారం గా మరియు కనీస వేతనాలు కూడా ఇవ్వటం లేదు, దీని మీద దయవుంచి ప్రభుత్వ కేంద్ర రాష్ట్ర సంస్థలైన లేబర్ కమిషనర్ దీని మీద చర్య తీసుకోవాలని, మరి వేతనకు తగ్గట్టుగా పిఎఫ్,ఈఎస్ఐలు, కూడా కట్టడం లేదని బహులు సంస్థలైన పెద్దపెద్ద కాంట్రాక్టర్లు ఉన్నా చిన్న చిన్న కాంట్రాక్టులు కాంట్రాక్టర్లు రాజ్యం మేలుతున్నారని, కేంద్ర రాష్ట్ర సంస్థలైన హెచ్పీసీఎల్, హిందుస్థాన్ షిప్ యార్డ్, మరియు డాక్ యార్డ్ సంస్థలైన కార్మికులకు కనీస వేతనం 26 వెల రూపాయలు ఇవ్వాలి అని, పెరుగుతున్న ధరలకు అనుగునంగా జీవో సవరించి జీతాలుపెంచాలని కార్మికులకు నష్టం కలిగించే 4 లేబరు కోడ్స్ రద్దు చేయాలి ఈ ఎస్,పియఫ్ పటిష్టంగా అమలుచేయాలి ఉద్యోగ భద్రత కల్పించాలి, సేఫ్టీ సౌకర్యాలు కల్పించి ప్రమాదాలు అరికట్టాలని స్థానికులకు ఉపాధికల్పించాలి. జీవో ప్రకారం జీతాలు చెల్లించాలని పలు డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్యంగా హ్యూమన్ రిసోర్స్ డిపార్ట్మెంట్ వారు ఈ యొక్క కాంటాక్ట మీద చర్య తీసుకోవాలని, కేంద్ర రాష్ట్ర లేబర్ కమిషనర్ వారు కూడా, స్థానిక ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే కూడా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ల మీద చర్యలు తీసుకోవాలని , దీని యొక్క కార్మికులు కంపెనీ విజ్ఞాపన చేస్తున్నారు, కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం తో కాలు కోల్పోయిన ప్రయాణికుడు

డిండి సెప్టెంబర్ 24 వార్త మిర్రర్ :



ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రయాణికుడు ప్రాణాప్రాయ స్థితిలోంచి బయటపడ్డా సంఘటన డిండి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో చోటుచేసుకుంది. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నాడు ఢిల్లీ మండల కేంద్రంలోని అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏపీ 29 జెడ్ 0375 గల ఆర్టీసీ బస్సు స్థానిక డిండి బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు దిగుతుండగా డ్రైవర్ ప్రయాణికులు దిగుతున్న వారిని గమనించకపోగా నిర్లక్ష్యంగా బస్సును కదిలించడంతో బస్సులో నుంచి కిందికి దిగుతున్న ప్రయాణికులు సింగర్ జోగి సత్యనారాయణ ఒక్కసారిగా బస్సు ముందల కదిలించడంతో ఆయన రెండు కాళ్లు బస్సు టైర్ కింద పడడంతో అది గమనించిన తోటి ప్రయాణికులు డ్రైవర్ను హెచ్చరించగా వెంటనే బస్సులు నిలిపివేశారు. స్థానికుల సహాయంతో గాయపడిన సత్యనారాయణ టైర్ల కింద నుంచి బయటకు తీయగా ఆయన కుడికాలు నుజ్జు నుజ్జు అయింది. ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్ కు తరలించారు. తోటి ప్రయాణికులు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని గాయపడిన సత్యనారాయణ కాలు పూర్తిగా తొలగించాలని దశలో వైద్యులు తెలిపారని స్థానికులు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి దాతల సహకారం అవసరం ఎంఈఓ బాలాజీనాయక్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 24:-( వార్త మిర్రర్)

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరి సహకారం చాలా అవసరమని మండల విద్యాధి .కారి ఎం బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో దాతల సహకారంతో టై , షూ, బెల్టులు, మైక్ బహుకరణ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. 8 వేల రూపాయల టై, షూ, బెల్టులను కాకనూరి విజయకుమార్, 4500 రూపాయలతో మైక్ సెట్ ను ధూపాటి వెంకటేశ్వర్లు బహూకరించారు. ఈ సందర్భంగా వారిని సన్మానిస్తూ విద్యావంతులు మేధావులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మందా రజిత, గ్రామ పెద్దలు పోలగాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగార్జునరెడ్డి, సీతారాం, వెంకటయ్య, విజయభాస్కర్, రాధా, కృష్ణ పాల్గొన్నారు.

## చించల్ పేట్ లో విద్యుత్ షాక్ తో 2 బర్రెలు మృతి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 24 నవాబు పేట్



మండల పరిధిలోని చించల్ పేట్ గ్రామంలోని మంగళవారం కురిసిన వర్షాలకు విద్యుత్ షాక్ తో మునుగాల రవికుమార్ అనే వ్యక్తికి సంబంధించిన 2 బర్రెలు మృతి చెందాయి ట్రాన్స్ ఫార్మర్ కు సరైనటువంటి ఫినిషింగ్ లేక ఈ నష్టం జరిగింది దాదాపు లక్షన్నర వరకు నష్టం జరిగిందని బాధితులు తెలిపారు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతు కోరాడు.



## జనసేన ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త పూజ

మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తూ లడ్డుని అపవిత్రం చేసేందుకు ప్రేరేపించిన గత వైసిపి ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ జనసేన పార్టీ ఆద్వర్యంలో ప్రాయశ్చిత పూజ నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు మంథని నియోజకవర్గం ఇంచార్జ్ మాయ రమేష్ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాయశ్చిత పూజా కార్యక్రమాలు చేపట్టి జనసేన పార్టీ అధినేత చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు. తిరుమల తిరుపతి లడ్డూను అపవిత్రం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాయశ్చిత పూజ నిర్వహించి జనసేన అధినేత చేపట్టిన దీక్షకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్, రాము, బాల విగ్నేష్, మురళి, వినయ్, చరణ్, సాయినాథ్, వివేక్, తదితరులు పాల్గొన్నారు



## రైతులు సాంప్రదాయ పంటలతో పాటు పండ్ల తోటలు సాగుచేయాలి

### తిరుమల శంకర్ డ్రాగన్ తోటను సందర్శించిన ఎంపీడీఓ బింగి చిరంజీవి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24

డ్రాగన్ పండ్ల తోటలు సాగు చేయడం వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఎంపిడివో బింగి చిరంజీవి అన్నారు. మంగళవారం రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన తిరుమల భాగ్యలక్ష్మి-శంకర్ అనే రైతు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన డ్రాగన్ పండ్ల తోటను ఉపాధి హామీ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అనేక రకాల పండ్ల తోటలకు రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని, రైతులు సాంప్రదాయ పంటలే కాకుండా లాభదాయకమైన పండ్ల తోటలు సాగుచేసి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రాగన్ పండ్ల తోటను ఒక సంవత్సరం కష్టపడి సాగు చేస్తే 25 సంవత్సరాల పాటు రైతులకు ఫలాన్ని ఇస్తూ ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. డ్రాగన్ పండ్ల తోటను సాగు చేస్తున్న తిరుమల శంకర్ అనే రైతును అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపివో దివ్య, టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కుమార్,సహాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి తో కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా

### - ఎం ఎల్ ఏ సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 సారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో మండలానికి చెందిన 60 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 63 వేల రూపాయల విలువగల చెక్కులను,9 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 9 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూముఖ్యమంత్రి రైతు బిడ్డ, రైతు పక్షపాతి..రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.ఒకే దఫా లో 18వేల కోట్ల రుణ మాఫీ అమలు చేసిన ఘనత దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వనిది.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం.గత తెలంగాణ ప్రభుత్వం 4 ఎండ్ల పాటు దఫా దఫా లుగా రుణ మాఫీ అమలు చేసింది.తెలంగాణ రాష్ట్రం లో నూతన రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభం కానుంది..బీద మధ్యతరగతి ప్రజలకు చాలా ఉపయోగం.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం. ముఖ్యమంత్రి గారితో కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరందన్, ఎంపీడీవో గంగాధర్, ప్రజా ప్రతినిదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాయజ్ఞం కు భారీఏర్పాట్లు

విశాఖపట్నం వార్త మిర్రర్ బుధవారం అనగా రేపు ఉదయం 9 గంటలకు ఎల్ఐసి బిల్డింగ్ , అంబేద్కర్ విగ్రహం వెనుక జరగనున్న శ్రీ శ్రీనివాసుని క్షమాపణ మహా యజ్ఞం కార్యక్రమం ఏర్పాట్లను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా భారీ ఏర్పాట్లు తో డిప్యూటీ సిఎం గౌరవనీయులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దీక్షకు మద్దతు పలుకుటకు జనసేనని సిద్దయమయ్యారు.



## మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును కలిసిన ఆర్ ఆర్ ఆర్ బాధిత రైతులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 24

ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని సింగిల్ విండో చింతల్ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ ఆర్ఆర్ ఆర్ ప్రధానమైన నాలుగు రహదారులు 40 కిలోమీటర్ల పైబడి ఆర్ఆర్ జంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. చౌటుప్పల్ రాయగిరి భువనగిరి మాత్రం 28 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీ వరకు తీసుకోవడం జరిగింది. పైన తెలిపిన రహదారుల మాదిరిగానే ఓ ఆర్ ఆర్ నుండి ఆర్ఆర్ ఆర్ 40 కిలోమీటర్లు ఉండేటట్లు అలైన్మెంట్ మార్చాలి.అన్నారు ఈ కార్యక్రమంలో చింతల తిరుమల్ రెడ్డి,జాల వెంకటేష్, జాల శ్రీశైలం, జాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై ప్రత్యేక దృష్టి సారించాలి



విశాఖపట్నం వార్త మిర్రర్ తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలితల్లి పేరు మీద ఒక మొక్కను నాటాలిఅంగన్వాడీలకు సూచించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, ఆరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు నిర్వహించి, రక్తహీనత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని, తల్లిబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యతను ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో పోషకాహార స్థితిపై దృష్టి సారించి, లోపాన్ని పరిష్కరించడానికి రాష్ట్రీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేదీ నుంచి 30 వరకు నిర్వహించు కుంటున్నట్లు చెప్పారు. ప్రధానంగా రక్తహీనతపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రక్త హీనతతో మహిళల్లో, గర్భిణీల్లో పుట్టిన బిడ్డల్లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అటువంటి పరిస్థితులు లేకుండా చూడాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.అలాగే వయసుకు తగిన విధంగా పిల్లల్లో బరువు, ఎత్తు, కొలతలు ఉండాలని, తగిన పోషకాహారాన్ని అందేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించిన పోషకాహారాన్ని గర్భిణీలు, తల్లులు తీసుకునేలా తగు జాగ్రత్తలు చెప్పాలని సూచించారు. శిశువుకు ఆరు నెలల సమయంలో తల్లిపాలుతో పాటు పోషకాహారం అందించాలని, ఇందుకోసం ప్రభుత్వం బాలామృతం అందిస్తుందని కలెక్టర్ వివరించారు. బాలల సంరక్షణ, విద్యపై కూడా దృష్టి సారించాలని, మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తల్లి పేరు మీద ఒక మొక్కను నాటడం అనేది మిమ్మల్ని పోషించిన వ్యక్తి పట్ల మీ ప్రేమ మరియు ప్రశంసలను చూపించడానికి ఒక అందమైన మార్గమని అన్నారు. కావున తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని, ఇందుకు అటవీ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన మొక్కలను ఉచితంగా సరఫరా చేయిస్తామని తెలిపారు. ఇంటి వెనుక, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో వనం -మనం పేరిట కోటి మొక్కలు నాటే%శీ%దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో 3 లక్షల మొక్కలు నాటుతున్నామని, పచ్చదనంతో పర్యావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు గొండు సీతారామ్ మాట్లాడుతూ పౌష్టికాహార మాసోత్సవాలను సెప్టెంబర్ మాసంలోనే కాకుండా అన్ని మాసాల్లో నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. తద్వారా గర్భిణీలు, బాలింతలు, మహిళలు, అరేళ్లలోపు పిల్లల్లో రక్తహీనత సమస్య ఉండబోదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో మాసోత్సవాలను ఘనంగా జరుపుకోవడమే కాకుండా, రక్తహీనత కలిగిన వారి సంఖ్య తక్కువగా ఉండటం సంతోషకరమని అన్నారు. జిల్లా నుంచి రక్తహీనతతో గర్భిణీలు, బాలింతలు, మహిళలు, అరేళ్లలోపు పిల్లల్లో సమస్య వచ్చిందనే ఫిర్యాదులు అందరాదని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారి డా. జి.జయలక్ష్మి అధ్యక్షత వహించి, ముందుగా కార్యక్రమ ఉద్దేశ్యాన్ని కలెక్టరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ రజని, మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి, సీడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# అక్టోబర్ 9న లాభాల బోనస్ చెల్లింపు

### సెప్టెంబర్ జీతంతో పండుగ అడ్వాన్సు

### ఒక్కొక్క ఉద్యోగికి 25 వేలు పండుగ అడ్వాన్స్

### కాంట్రాక్టు కార్మికుల కు బోనస్ చెల్లింపుపై తక్షణమే విధివిధానాలు ఖరారు

### అధికారులను ఆదేశించిన సిఎండి ఎన్ బలరామ్




మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను అక్టోబర్ 9న చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోందని సింగరేణి సిఎండి ఇన్ బలరాం తెలిపారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ మంగళవారం సింగరేణి డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎం లు, కార్పోరేట్ జీఎం లతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు, సింగరేణికి 2023- 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. కాగా సింగరేణి చరిత్రలో ఇది అత్యధికం లాభాల వాటా బోనస్ కావడం విశేషం.సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులు పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని, లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు 1,90,000 రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది. తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు సింగరేణిలో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు సైతం లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ ఎన్ బలరామ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల వద్ద పనిచేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి సైతం బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ జీతంతో పండుగ అడ్వాన్సులాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది సైతం దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ బలరాం ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సింగరేణి 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే అక్టోబర్ 3న ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును సైతం ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లాభాల వాటా బోనస్... పండుగ అడ్వాన్స్ చెల్లింపుకు రంగం సిద్ధంలాభాల వాటా బోనస్, పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు 900 కోట్ల రూపాయలను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యంలో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ బలరాం ఆదేశాలు జారీ చేశారు.

# అక్రమ వ్యాపార సముదాయాలను కూల్చాలి




మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో అక్రమంగా కట్టినటువంటి వ్యాపార సముదాయ నిర్మాణాలను కూల్చివేసి, ప్రజలకు దారి సౌకర్యం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పట్టణ మార్కెట్ ప్రాంతంలో సింగరేణి కార్మికులు, కార్మికేతరుల శ్రేయస్సు, సౌకర్యాల కొరకు గతంలో 1970-75 కాలంలో సింగరేణి యాజమాన్యం వ్యాపార సముదాయాలను నిర్మించి, నామమాత్రపు అద్దెలతో వ్యాపారస్తులకు అద్దెకివ్వడం జరిగిందని, కానీ నేడు బడా వ్యాపారులు, రాజకీయ నాయకులు, గత ప్రభుత్వం అండదండలతో అసలైన కిరాయి దారులను తప్పుదో పట్టించి, ఆ వ్యాపార సముదాయాలను సొంతం చేసుకుని, బహుళ అంతస్థుల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వీటికి ఎలాంటి మున్సిపాలిటీ, సింగరేణి అనుమతులు లేకపోవడం గమనార్హమన్నారు. సింగరేణి కార్మికులు బండ కింద తమ ప్రాణాలను పణంగా పెట్టి, దేశ అభివృద్ధి కోసం 30, 35సంవత్సరాలు కష్టపడి పనిచేసి, వారి శేష జీవితం గడపడానికి సరైనటువంటి గూడు లేకపోవడం బాధాకరమన్నారు. దేశానికి వెలుగునిచ్చిన సింగరేణి కార్మికులు ఏదైనా కంపెనీ క్వార్టర్లో ఉంటే ఆగ మేఘాల మీద వారిని ఖాళీ చేయించే అధికారులకు బడా వ్యాపారస్తులు మార్కెట్ ప్రాంతంలో యదేచ్ఛగా పెద్ద పెద్ద భవంతుల నిర్మాణాలు చేసిన వారిని చూసి చూడనట్లు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని, ఈ వ్యవహారంపై బిఆర్ఎస్ పార్టీని బహిరంగంగా ప్రశ్నిస్తున్నామన్నారు. అదేవిధంగా గతంలో వ్యాపార సముదాయాల నుండి ప్రజల రాకపోకలు నడిచేదారులు ఉండేవని, ఆ దారులను సైతం ఆక్రమించి, నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. గతంలో సింగరేణి ఆధీనంలో మార్కెట్ ప్రాంత స్థలాలను సింగరేణి యాజమాన్యం ప్రభుత్వానికి అప్పజెప్పారని గుర్తు చేశారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి, 1975లో సింగరేణి ప్రాంతంలో ఏ విధమైన నిర్మాణాలు చేపట్టిందో అలాంటి మ్యాప్ లు తీసుకొని, అక్రమ నిర్మాణాలు చేపట్టినటువంటి నిర్మాణాలను కూల్చివేసి, ప్రజలకు నడవడానికి సౌకర్యం కల్పించాలని కోరారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అబ్బురపరచిన యోగ విన్యాసాలు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణిరాజ్







మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, చిన్న వయస్సులోనే యోగాలో నిష్ణాతులై, అబ్బురపరిచే విన్యాసాలు ప్రదర్శించడం ఆశ్చర్యాన్ని కలిగించిందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్ లు తెలిపారు. పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్), లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బాలబాలికలకు అండర్-14, అండర్-17 జిల్లాస్థాయి యోగా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించి, అనంతరం అబ్బుర ప్రతిభ కనబరిచి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ పోటీల్లో అన్ని విభాగాల నుండి సుమారు 150 మంది యోగ క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు జోనల్ స్థాయి పోటీల్లో ఆడడానికి అర్హులని తెలిపారు. ఈ పోటీలకు రోహిత్ న్యాయనిర్ణేతగా వ్యవహరించగా, పోటీల్లో అండర్ 14 బాలికల విభాగంలో కే శ్రీవల్లి, పి శ్రీమేఘన, బి హర్షిత, ఎస్ స్ఫూర్తి ప్రణవి, బి సంధ్య, భవ్య శ్రీ, వి అఖిల, పి లక్ష్మీ ప్రసన్న, ఎక్స్ట్రా ప్లేయర్ హెచ్ భవిత, మయూరీ లు గెలుపొందగా, అండర్ 14 బాలురుల విభాగంలో ఎస్ హర్షవర్ధన్, సాయి తేజ, సిహెచ్ కళ్యాణ్, టి సృజన్, డి సాయి వర్ధన్, ఎక్స్ట్రా ప్లేయర్లు కె హృతిక్, చరణ్ తేజ లు గెలుపొందారు. అదేవిధంగా అండర్ 17 బాలికల విభాగంలో ఎస్కే సానియా, పీ సంధ్యారాణి, ఆఫీయాకాటూన్, ఏ కావ్య రాణి, డి శృతి, పి హర్షిత, వైశాలి లు, అండర్ 17 బాలురుల విభాగంలో ఎం జశ్వంత్, ఎన్ మణితేజ, హర్నిత్, శ్రీనాథ్, ఎం వరుణ్, జి శ్రీహర్ష, కే యశ్వంత్ లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దామర్ల రామ సిద్దయ్య, ఉమ్మడి జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్, యోగా కన్వీనర్ ఈగ కనకయ్య, పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్, యోగ కో కన్వీనర్ ఏ కల్పనా, బిఆర్ఎస్ నాయకుడు కొంగల తిరుపతిరెడ్డి, పాఠశాల పిఈటి కే కుమార్, రేణుక, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిడి, పిఈటి లు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల పరిసరాలను, కార్యాలయలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ సూచించారు. స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా మంగళవారం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలోని పరిసరాలలో చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జి దేవేందర్ మాట్లాడుతూ, స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు సన్నాహక దశ, అక్టోబర్ 1 నుంచి 31 వరకు అమలు దశ, స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రి శాఖ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఈ స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా పని స్థలాలలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాలు ,కాలనీల సుందరీకరణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఈ అండ్ ఎం డివైజీఎం వై వెంకటరమణ, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా పర్యావరణ అధికారి ప్రభాకర్, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, సివిల్ ఎస్ఈ జయప్రకాష్, ఏరియా డివైపిఎం ఆసిఫ్, సివిక్ సిబ్బంది పాల్గొన్నారు.




## విద్యార్థులు సామాజిక దేశ సేవలో నిస్వార్ధంగా పాల్గొనాలి

మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో చేరి, సామాజిక, దేశ సేవలో నిస్వార్ధంగా పాల్గొనాలని పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ రావు సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ వేడుకలు కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ ఎం రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ థీం నథింగ్ బట్ యు అని, దానిని అందరూ పాటించాలని తెలిపారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో చేరి సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ ఎం రామయ్య ను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అమీరున్నిసా, జి శ్రీనివాస్, ఆర్ రాజమల్లు, కే జగన్మోహన్, బి ప్రదీప్, ఈ ప్రభాకర్, సిహెచ్ బానేష్, ఎండి వజీర అలీ, సిహెచ్ సత్తయ్య, యు శ్రీకాంత్, ఏ అనిత, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈనెల 28న ప్రాయశ్చిత పూజ

మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదం కల్తీ చేసి హిందు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన ఏపీ లోని గత వైసీపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 28 న హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టి ప్రాయశ్చిత పూజ నిర్వహించనున్నట్లు హిందూ ఉత్సవ సమితి నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయంలో పార్టీలకు అతీతంగా సమావేశమై పాదయాత్ర చేస్తూ నిరసన తెలిపాలని నిర్ణయించినట్లు హిందూ ఉత్సవ సమితి నాయకులు తెలిపారు. దీనిలో భాగంగా అంగడి బజార్ శివాలయం గుడి నుండి పాదయాత్ర చేస్తూ యాపల్, రామాలయం, అంగడి బజార్, సిఎస్పీ రోడ్డు, రామన్ కాలనీ,గ్యారేజ్ లైను మీదుగా కూడలలు తిరుగుతూ నిరసన వ్యక్తం చేస్తూ పట్టణ పాత బస్టాండ్ సెంటర్లో ప్రాయశ్చిత పూజా కార్యక్రమం చేసి స్వామివారికి అభిషేకం చేయడం జరుగుతుందను కా హిందూ బందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### -ప్రభుత్వ వైద్యురాలు శ్యామల దేవి -

మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ గ్రామాలలో ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రభుత్వ వైద్యురాలు శ్యామల దేవి సూచించారు మంగళవారం మండలంలోని పొన్నారం గ్రామంలో స్వచ్ఛతాహి సేవ పక్షోత్సవాలలో భాగంగా స్వచ్ఛతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. మీరు నిర్వహించడం మూలంగా దోమలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈజి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## భూ వివాదంతో నిలిచిన అంత్యక్రియలు

### సీఐ, తహసిల్దార్ జోక్యంతో సద్దుమణిగిన వివాదం

మందమర్రి సెప్టెంబర్ 24: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని బురదగూడెం కు చెందిన దుర్గం శ్రీనివాస్(30) అనారోగ్యంతో మృతి చెందగా భూ వివాదంతో సుమారు రెండు గంటలు అంత్యక్రియలు స్తంభించిన ఘటన పట్టణంలో మంగళవారం చర్చానీయమైంది. ఇదిలా ఉండగా నిన్న సోమవారం మృతి చెందిన కుమ్మరి రాజమ్మ అంత్యక్రియలు అడ్డుకున్న ఘటనలు పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.మున్సిపాలిటీ పరిధిలోని బురద గూడెం గ్రామంలో సుమారు గత 80 సంవత్సరాల నుండి గ్రామస్తులు భూస్వామి మాధవరావు కు చెందిన మామిడి తోట సమీపంలోని స్మశాన వాటికలో బురదగూడెం గ్రామానికి చెందిన నేతకానీ కులస్తులు మృతి చెందిన వారి పూర్వీకులకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆ భూమి కబ్జాకు గురవుతుందని ప్రజావాణిలో గ్రామస్తులు ఫిర్యాదు చేయడం జరిగింది. కాగా గ్రామానికి చెందిన దుర్గం శ్రీనివాస్అనారోగ్యంతో మృతిచెందగా, ఎప్పటిలాగే ఆ స్థలంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు గ్రామస్తులు వెళుతున్న సమయంలో పట్టణ గౌడ సంఘానికి చెందిన పలువురు నాయకులు వారిని అడ్డుకొని, ఆ స్థలం గౌడ సంఘానికి చెందినదని, ఆ స్థలంలో అంత్యక్రియలు చేయడానికి వీలు లేదంటూ నిలువరించారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు వారితో వాగ్వాదానికి దిగారు.కాగా ఇరువర్గాల వాదనలతో ఉద్రిక్తత వాతావరణం నెలకొనగా సమాచారం తెలుసుకున్న పట్టణ సిఐ కే శశిధర్ రెడ్డి, మండల తహశీల్దార్ సతీష్ లు ఘటనా స్థలానికి చేరుకొని ఇరుపక్షాల వాదనలు విని, రెండు, మూడు రోజులలో స్థలాన్ని



## ఓటర్ లిస్ట్ లో పక్క గ్రామాల వారి ఓట్లను మార్చాలి

### - కుటుంబ సభ్యులందరిని ఒకే వార్డు లోకి తీసుకురావాలి. బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరిబాబు

సంస్థాన్ నారాయణపురం మండలం సెప్టెంబర్ 24:( వార్త మిర్రర్ ) సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో మామిడి కృష్ణ కు ఓటర్ లిస్టులో సవరణలు కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం మండల అధ్యక్షుడు ఉష్కాగుల గిరిబాబు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వార్డుల వారీగా ఆన్లైన్ లో ఓటర్ లిస్ట్ పెట్టారు.ఆ ఓటర్ లిస్ట్ లలో ఒక గ్రామం లోని ఓటరు మరొక గ్రామ పంచాయితీ లో ఓటరు గా ఉన్నారు.అలాగే కుటుంబ సభ్యుల ఓట్లు మొత్తం ఒకే దగ్గరగా లేవు.మృతి చెందిన వారి ఓట్లు లిస్ట్ లో ఉన్నాయి.పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డల ఓట్లను కూడా ఉన్నాయి.వీటిని బి.ఎల్.ఓ ల ద్వారా క్షేత్ర స్థాయిలో ఇలిల్లు తిరిగి పరిశీలించి పక్కగ్రామాల ఓట్లను వారివారి గ్రామాలకు మార్చడమా లేదు తొలగించడమా చేయాలని,కుటుంబ సభ్యులను ఒకే వార్డులోకి వచ్చేలా వార్డుల లిస్టులను పునర్పరిశీలంచేసి తుది ఓటర్ లిస్ట్ ను స్థానిక సంస్థల ఎన్నికలలోపు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యాక్షుడు గొల్లూరి యాదగిరి సాగర్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కట్కూరి శ్రీకాంత్,బద్దం మచ్చేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుడి శోభాయాత్ర

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 24 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో అభ్యుదయ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఉత్సాహకమిటిఅధ్యక్షులు చెవగోని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గణనాధుడికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడి శోభాయాత్రను డప్పుల వాయిద్యాలతో మహిళలు కోలాట నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడి పవిత్రమైన లడ్డును చెరుకు శీను దంపతులు 2,21000/-వేల రూపాయలకు వేలంపాటలు కొనుగోలు చేశారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు.వర్కాల కుమార్ గౌడ్, తొర్పునూరి బాబు గౌడ్, చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నరసింహ గౌడ్, తొర్పునూరి రవి గౌడ్, చెరుకు శీనుగౌడ్, తొర్పునూరి జంగయ్య, బాలగోని నరసింహ, తొర్పునూరి మల్లేశం గౌడ్, చెవగోని మహేష్, ఉష్కాగుల శ్రీశైలం, ఉష్కాగుల వెంకటేష్, కళ్లెం నాగరాజు, సంద గళ్ళ నాగరాజు, తొర్పునూరి లింగస్వామి, చెవగోని గణేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మండల స్థాయి కళోత్సవ పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 24

2024-25 సంవత్సరం రాయికల్ మండల స్థాయి కళోత్సవ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నందు మంగళవారం రోజున జరిగాయి.నృత్యం చిత్రలేఖనం కాగితాలతో బొమ్మలు తయారీ తదితర పోటీలు నిర్వహించారు. మండలస్థాయి కళోత్సవాల ఇంచార్జీ అక్కెనపెల్లి సతీష్ నోడల్ అధికారి. శ్రీపతి రాఘవులు ఉపాధ్యాయులు పొన్నం రమేష్ చెరుకు మహేశ్వర శర్మ, కన్నవేణి మల్లారెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి కి ఎంపికైన విద్యార్థులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు నృత్యం నందు గుమ్మడి అక్షర, గ్రూప్ డ్యాన్స్ నందు రసజ్ఞ గ్రూప్, కస్తూరి బా విద్యాలయం కు చెందిన హరిత గ్రూప్, మూకాబినయం నందు రిషిత, బొమ్మల తయారీ నందు శ్రావణి, చిత్రలేఖనం నందు ఉన్నత పాఠశాల బాలురు కు చెందిన ఈగల కౌసల్య.బాలికలు చెందిన రాకేష్,, యం హంపి తదితరులు ఎంపికైనట్లు సతీష్ వివరించారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 26 న జగిత్యాల లోని టీచర్స్ భవన్ కు వెళ్ళాలని తెలిపారు.



పరిశీలించి, వివాదాన్ని తొలగిస్తామని, అంత్యక్రియలు యధావిధిగా నిర్వహించాలని సూచిస్తూ, ఇరువర్గాలను శాంతింప చేయడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఆ స్థలంలోనే మృతుడి అంత్యక్రియలు నిర్వహించారు.



## ఘనంగా బొంగు కుశాల్ గౌడ్ 15వ జన్మదిన వేడుకలు

### హాజరైన తెలంగాణ రియల్ ఎస్టేట్ జెఎసి అసోసియేషన్ సభ్యులు

ఎల్బీనగర్ వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వరలక్ష్మి వెంకటేష్ గౌడ్ ల కుమారుడు ఈ రోజు 15వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్న బొంగు కుషాల్ గౌడ్ కుషాల్ గౌడ్ బాగా చదువుకోవాలని మంచిగా జాబ్ చేయాలని ప్రతి సంవత్సరం ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు కోరడం జరిగింది. అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి షాల్వాతో ఘనంగా సత్కరించారు అనంతరం గిటార్ ను బహుమానంగా అందించారు. ఈవేడుకలలో చౌటుప్పల్ కౌన్సిలర్ బత్తుల అంజయ్య గౌడ్ , మాదగోని శ్రీనివాస్ గౌడ్, చెన్ రెడ్డి వెంకట్ రెడ్డి, బత్తుల శోబన్ గౌడ్ టీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్, మాదగోని సతీష్ గౌడ్ సరూర్ నగర్ డివిజన్ నాయకులు పోలే సురేష్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బీమగాని మహేష్ గౌడ్, పాశం యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు..




## శుభవార్త.. ఈ ఐదు మోడల్ ఎస్‌యూవీలపై రూ.1.80 లక్షల వరకు తగ్గింపు

గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ కస్టమర్లలో %ూఖఎ%లను కొనుగోలు చేయాలనే డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. 2024 సంవత్సరం మొదటి అర్ధభాగంలో భారతదేశంలోని మొత్తం కార్ల అమ్మకాలలో %ూఖఎ% సెగ్మెంట్ మాత్రమే 52% వాటాను కలిగి ఉంది. మీరు కూడా రాబోయే కొద్ది రోజుల్లో కొత్త %ూఖఎ%ని కొనుగోలు చేయాలనుకుంటున్నట్లయితే అనేక ప్రముఖ కార్ల..గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ కస్టమర్లలో %ూఖఎ%లను కొనుగోలు చేయాలనే డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. 2024 సంవత్సరం మొదటి అర్ధభాగంలో భారతదేశంలోని మొత్తం కార్ల అమ్మకాలలో %ూఖఎ% సెగ్మెంట్ మాత్రమే 52% వాటాను కలిగి ఉంది. మీరు కూడా రాబోయే కొద్ది రోజుల్లో కొత్త %ూఖఎ%ని కొనుగోలు చేయాలనుకుంటున్నట్లయితే అనేక ప్రముఖ కార్ల తయారీ కంపెనీలు సెప్టెంబర్ నెలలో తమ ప్రసిద్ధ మోడళ్లపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తున్నాయి. ఇండియా టుడేలో ప్రచురించిన ఒక వార్త ప్రకారం, ఈ కాలంలో కొత్త ఎస్‌యూవీ కొనుగోలుపై కస్టమర్‌లు గరిష్టంగా రూ. 1.80 లక్షలు ఆదా చేయవచ్చు. సెప్టెంబర్ నెలలో అత్యధిక తగ్గింపులను పొందుతున్న 5 ఎస్‌యూవీల గురించి తెలుసుకుందాం. టాటా సఫారి:దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ సెప్టెంబర్ నెలలో తన ప్రముఖ ఎస్‌యూవీ సఫారీపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తోంది. వినియోగదారులు ఈ నెలలో టాటా సఫారీని కొనుగోలు చేస్తే గరిష్టంగా రూ.1.80 లక్షలు ఆదా చేసుకోవచ్చు. భారతీయ మార్కెట్లో టాటా సఫారీ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్‌కు రూ.16.19 లక్షల నుండి రూ. 27.34 లక్షల వరకు ఉంటుంది. టాటా మోటార్స్ తన మరో ప్రసిద్ధ ఎస్‌యూవీ హారియర్‌పై సెప్టెంబర్ నెలలో రూ. 1.60 లక్షల వరకు తగ్గింపును కూడా అందిస్తోంది. రాబోయే రోజుల్లో కంపెనీ టాటా హారియర్ ఎలక్ట్రిక్ వేరియంట్‌ను కూడా మార్కెట్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. భారతీయ మార్కెట్లో టాటా హారియర్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 15.49 లక్షల నుండి రూ. 26.44 లక్షల వరకు ఉంది. మహీంద్రా థార్: దేశీయ కార్ల తయారీ సంస్థ మహీంద్రా సెప్టెంబర్ నెలలో దాని ప్రసిద్ధ 3-డోర్ థార్‌పై బంపర్ తగ్గింపులను అందిస్తోంది. కస్టమర్లు సెప్టెంబర్ నెలలో మహీంద్రా థార్‌ను కొనుగోలు చేస్తే, ఈ కాలంలో వారు రూ. 1.55 లక్షల వరకు ఆదా చేసుకోవచ్చు. భారతీయ మార్కెట్లో మహీంద్రా థార్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 11.25 లక్షల నుండి రూ. 17.60 లక్షల వరకు ఉంటుంది. మారుతి గ్రాండ్ విటారా: భారతదేశంలో అతిపెద్ద కార్ల విక్రయ సంస్థ మారుతి సుజుకి సెప్టెంబర్ నెలలో తన ప్రసిద్ధ ఎస్‌యూవీ గ్రాండ్ విటారాపై బంపర్ డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ కాలంలో మారుతీ సుజుకి గ్రాండ్ విటారా కొనుగోలుపై కస్టమర్‌లు గరిష్టంగా రూ. 1.23 లక్షల బడ్జెట్‌ను కలిగి ఉండవచ్చు. భారతీయ మార్కెట్లో మారుతి సుజుకి గ్రాండ్ విటారా ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 10.99 లక్షల నుండి రూ. 20.09 లక్షల వరకు ఉంది. టాటా నెక్సాన్: మరోవైపు, టాటా మోటార్స్ సెప్టెంబర్ నెలలో దాని అత్యధికంగా అమ్ముడవుతున్న ఎస్‌యూవీలలో ఒకటైన నెక్సాన్‌పై బంపర్ డిస్కౌంట్లను అందిస్తోంది. సెప్టెంబరు నెలలో టాటా నెక్సాన్‌ను కొనుగోలు చేయడం ద్వారా కస్టమర్‌లు రూ. 80,000 వరకు ఆదా చేసుకోవచ్చు. భారతీయ మార్కెట్లో టాటా నెక్సాన్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర టాప్ మోడల్ కోసం రూ. 8 లక్షల నుండి రూ. 15.50 లక్షల వరకు ఉంటుంది.